విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

■ డీఈవో రవీందర్‌రెడ్డి

దిలావర్‌పూర్, డిసెంబర్ 5 : విద్యార్థులు చిన్న నాటి నుంచే చక్కగా చదువుకోవాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌డ్డి పేర్కొన్నారు. మంగళవారం దిలావర్‌పూర్‌లోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో పాఠశాలు చదివించారు. విద్యార్థుల నేర్చుకున్న పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

దిలావర్‌పూర్ : విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్‌రెడ్డి

యూడైస్‌లో సమగ్రసమాచారం నమోదు చేయాలి

లక్ష్మణచాంద, డిసెంబర్ 5 : పాఠశాలలకు సంబంధించిన యూడైస్ ప్లస్‌లో సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మణచాందలోని మానవ వనరుల కేంద్రంలో మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు యూడైస్‌పై అవగాహన సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ గోవర్ధన్ యూడైస్ వివరాలపై అవగాహన కల్పించారు. ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేసి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపద్యాయులకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో లక్ష్మణచాంద కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది హర్షద్, మహేందర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న రీసోర్స్ పర్సన్ గోవర్ధన్

ప్రజలకు అందుబాటులో ఉంటా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, డిసెంబర్ 5 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా దర్బార్ నిర్వహిస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడతానని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముథోల్ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని తన గెలుపుకు సహకరించిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు, బీజేపీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసత్యపుకార్లను ప్రజలు నమ్మవద్దని తాను చివరి శ్వాస వరకు బీజేపీలోనే కొనసాగుతానన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి పారుదల రంగాలకు ప్రముఖ ప్రాధాన్యతనిస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి దళారీ వ్యవస్థకు స్థానం లేదని, నేరుగా ప్రజలు తనను సంప్రదిం చవచ్చన్నారు. అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తానని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

వాహనాల తనిఖీ

బైంసా, డిసెంబర్, 5 : బైంసాలోని పాత చెక్‌పోస్టు సమీపంలో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలను నడపవద్దని హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించాలన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం

వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

భైంసా, డిసెంబర్ 5 : భైంసాలోని గౌతమి పాఠశాలలో మంగళవారం ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో వరల్డ్ సాయిల్ డే ఆకారంలో కూర్చున్నారు. పలువురు ఉపాధ్యాయులు నేల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ రవీందర్, గంగుతాయి, ముత్యం, భోజేందర్, సవిత, అమ్రపాలి, విద్యార్థులు ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ఓలాలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి మసాన్ రావు

కుంటాల, డిసెంబర్ 5 : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రత్యేక అధికారి మసాన్ రావు పేర్కొన్నారు. ఓలా, లింబా (బీ) గ్రామ పంచాయతీని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు పనులను పరిశీలించిన ఆయన అక్కడ మొక్కలకు నీటిని అందించారు. సర్పంచ్‌లు ఖనీష్ ఫాతిమా, మల్లేశ్, ఎంపీవో రహీం, కార్యదర్శి యోగేశ్ పాల్గొన్నారు.

సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

ఎంఐఎం నేతల సంబురాలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 5 : రాష్ట్రంలో ఏడు స్థానాల్లో ఎంఐఎం ఎమ్మెల్యేలు గెలుపొందడంతో మంగళవారం నిర్మల్‌లోని ఎంఐఎం కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. అధ్యక్షుడు అజీంబిన్ యాహియాకు స్వీట్లు తినిపించి పూలమాలతో సన్మానించారు. పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ అబ్రార్, రఫీ హైమద్ ఖురేషి, తయాబిన్ సలాహ్, ఇంతియాజ్, జునాయిద్ పాటిల్, జబ్బార్, పాషా, అజీం, అలీం న్నారు.

మక్కజొన్న పంట పరిశీలన

నర్సాపూర్(జీ), డిసెంబర్ 5 : మండలంలోని అంజనీతండాలో పండిస్తున్న వివిధ దశలలో ఉన్న మొక్కజొన్న పంటను వ్యవసాయ విస్తరణ అధికారి గణేశ్ పరిశీలించారు. అనంతరం పంటకు కత్తెర పురుగు ఆశిస్తున్నదని రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దీని నివారణకు పంటకు వేపనూనె 10000 పీపీఎం 1 మిల్లీ లీటర్ లీటరు నీటికి గానీ, 1500 పీపీఎం 5మిల్లీ లీటరు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కత్తెర పురుగును గుడ్డు దశలోనే నివారించవచ్చని పేర్కొన్నారు.

సైన్స్ పోటీల్లో పాల్గొన్న జిల్లా విద్యార్థులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 5 : హైదరాబాద్‌లోని బేగంపేటలో గల సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో నిర్మల్ జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఆరోగ్యం, సంక్షేమం, పర్యావరణం అనే అంశంపై విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా నుంచి సుమిత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిలావర్‌పూర్, అలియన సుమ శ్రీ చైతన్య హైస్కూల్, వైశాలి, వాసవి మాడల్ స్కూల్, సుచరిన్ విజయ హైస్కూల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను డాక్టర్ రవీందర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, ఎన్‌సీఎస్సీ అకాడమీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, గైడ్ టీచర్ ప్రియ, శ్వేత, సాజిద్, బావన తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న జిల్లా విద్యార్థులతో ఉపాధ్యాయులు

'వాసవి'కి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

అవార్డు అందుకుంటున్న రాజ్‌కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని వాసవి పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది.ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ అసోసియేషన్, నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ స్కూల్ అండ్ ఎడ్యూకేటర్స్ ఆధ్వర్యంలో బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందజేశారు.ముంబైలోని సిడ్నం కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనామిక్స్‌లో జరిగిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్‌కు ప్రోగ్రెసివ్ లీడర్ షిప్ అవార్డును మంగళవారం అందించారు. రాజ్‌కుమార్‌ను పాఠ శాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి, కార్యదర్శి జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణపతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 5 : తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారుడు లోహిత్ సాయి 200 మీటర్స్ బటర్‌ఫ్లై విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడిని డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారిథి, స్విమ్మింగ్ కోచ్ కృష్ణ అభినందనలు తెలిపారు.